# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 30 మే , 2025 | పేజీలు 08


## మురికి కాలువలు లేక దళితుల వెతలెన్నో?




**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం లోని నవాబుపేట్ గ్రామంలో దళిత వాడలకు గత ముప్పై ఏండ్లుగా సరైన మురుగు కాలువలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఫలితంగా అనారోగ్యాలకు గురవుతున్నారు. నవాబ్‌పేట గ్రామ పంచాయతీ పదో వార్డు కాలనీలో గత ముప్పై ఏళ్ల నుంచి మురికి కాలువ లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల నుంచి వాడుక నీరు బయటకు వెళ్లే మర్గం లేద ప్రధాన రోడ్లపై నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. వర్షం నీరు సైతం కాలువ లేక రోడ్లపైనే నిలుస్తోంది. దుర్వాసనతో పాటు దోమలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు పెరిగి అంటువ్యాధులు, మలేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి కాలువలను నిర్మించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.



మంత్రి జూపల్లి

### అన్ని వర్గాల ప్రజలకు
## సంక్షేమ ఫలాలు

**ప్రజాపక్షం/బాన్సువాడ:** రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తు ప్రజాదరణ పొందిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు జరుపుకొని దశలవారిగా 5 లక్షలు లబ్ధి పొందాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి కావలసిన స్టీల్ సిమెంట్ ముడి సరుకుల ధరల నియంత్రణ కమిటిలను వేయడం జరిగిందని, ఇసుకను ఉచితంగా పొందవచ్చని రవాణా ఖర్చులను మాత్రమే లబ్ధిదారులు చెల్లించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమంకోసం ఆర్‌టిసిలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేయడమే కాకుండా 500కే గ్యాస్ సిలిండర్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు రైతు సంక్షేమం కోసం రైతు భరోసా అందించడమే కాకుండా రైతు పండించిన సన్నరకం ధాన్యానికి బోనస్ ధర కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేసి ప్రభుత్వం రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మాజీ డిసిసిబి అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేస్ గుప్తా, నాయకులు జంగం గంగాధర్, అమీర్ చావుస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా
## రాజీవ్ యువ వికాసం

కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.శాఖల వారీగా లబ్ధిదారుల జాబితా పైచర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి,ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.అర్హులైన యువతను ఎంపిక చేసి,వారిని తగిన శిక్షణా కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేయాలన్నారు.ప్రతి శాఖ కూడా పరస్పర సమన్వయంతో పని చేసి ఈ పథకం ప్రయోజనాలు అర్హులకూ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున శాఖల వారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ లు రత్నకళ్యాణి,కోమల్ రెడ్డి,జెడ్పి సీఈఓ గోవింద్,సంక్షేమ శాఖల అధికారులు శంకర్,అంబాజీ,శ్రీనివాస్,మోహన్ సింగ్,ఎల్ డి.ఎం రాంగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

### పచ్చని గ్రామాల్లో
## నాటుసారా తుపాన్

తండాల నుంచి జోరుగా రవాణా
పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:**పచ్చని పోలాలతో, సుందమైన ప్రకృతి సౌందర్యంతో నిండిన గిరిజన గ్రామాలు. ఒకప్పుడు శాంతి సమరస్యాల స్వర్గధామాలుగా ఉండేవి. కానీ నేడు ఈ గ్రామాల్లో విషాద గీతం ఆలపిస్తోంది. యువత నాటుసారా, మద్యనికి బానిసలవుతూ. కుటుంబాలను చిత్ర విచిత్ర పరిస్థితుల్లోకి నెట్టివేస్తూన్నారు. గతంలో గ్రామాల్లో 60 ఏళ్ల దాటిన వృద్ధులు పోలాల్లో పంటల సాగులో కష్టపడి. అలసటతో సాయంత్రం నిద్రపట్టేందుకు కోద్దిగా వద్యం సేవించేవారు.



**ఈ గుడుంబా తయారీకి సరకులు ఎక్కడివి..?**
ప్రభుత్వం నిషేదం విధించినా బెల్లం, పటిక, విక్రయదారుల నుంచి 5కేజీల కంటే ఎక్కవ కొనుగోలు చేసిన వారి వివారాను నమోదు చేసుకోవాలి. ఆ వివరాలను ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలి కానీ ఆ విక్రయ దారుడు ఎక్కడపడితే అక్కడ పెద్ద మొత్తం కొందరు వ్యాపారులు బెల్లం, పట్టికను. ఆటోలలో తండాలకు తరలిస్తున్నట్లు విశ్వనీయ సమాచారం.

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు...**
మెట్ పల్లి ఎక్సైజ్ అధికారుల పరిధిలో కోరుట్ల, మాల్లాపూర్, ఇబ్రాహీం పట్నం.కథలాపూర్, మండలాలు ఉన్నాయి, ఆ గ్రామాల్లో నుంచి విచ్చలవిడిగా గుడుంబా తయారవుతున్న అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజల్లో నుంచి విమర్శలు విసిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో గుడంబా తయారీ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి, జైలు శిక్షలు కూడా అనుభవించారు. కొంత మందికి రాష్ట్ర ప్రభుత్వం వారికి పునారావసం కల్పించింది. కాని కోంత మంది వృత్తిగా ఎంచుకొని జోరుగా తయారీ కోసాగిస్తున్నారు.**కోంతమంది గ్రామస్తులు జిల్లా పోలీస్ అధికారికి ఫిర్యాదు...** ఎక్సైజ్ శాఖ అధికారులు పటించుకోకపోవడంతో కొందరు గ్రామస్తులు జిల్లా పోలీస్ అధికారికి వారు కలిసి గుడుంబా తయరీని ఆరికట్టాలని వారు కోరారు, వెంటనే జిల్లా అధికారి స్థానిక పోలీసులకు గుంటబా తయారీని ఆరికట్టాలని వారు ఆదేశించారు. ఇటీవలే మెట్ పల్లి మండలం ఆత్మనగర్ గ్రామం శివారులో గుడుంబా తయరీ చేస్తున్నట్లు గ్రామ స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే మెట్ పల్లి ఎస్ఐ కిరాణ్ , వారి సిబ్బందితో కలిసి తయారీ స్థావరాల వద్దకు వెళ్లి దాడులు జరిపి, గుడుంబాను స్వాధీనం చేసుకోని తయారీ సామాగ్రికను ధ్వంసం చేశారు. గుడుంబా తయరీ , విక్రయాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పత్రిక ప్రకటనలో తెలిపారు.

**పచ్చని గ్రామాలు గుండబా స్థావ-రాలుగ మారుతున్నాయి....**
ఈ సమస్యను అరికట్టకపోతే భవిష్యత్ తరాలు కుడా ఈ విషచక్రంలో చిక్కుకునే ప్రమాదం ఉంది, రాష్ట్ర ప్రభుత్వం , ఎక్సైజ్ , పోలీస్లు, స్థానిక నాయకులు, అందరూ చేయి చేయి కలపాల్సిన సమయం ఆసన్నమైనంది, లేకపోతే ఈ గ్రామాల్లో సంతోషం , శాంతి , అనే పదాలు కేవలం జ్ఞాపకాలుగానే మిగిలి పోతాయి.. కుటుంబాలు పోషించే బాధ్యత ఆడవారిపై పడుతోంది అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నరు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణంలో 7, 8 వార్డులలో 25 లక్షలతో అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్‌కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జగిత్యాల పట్టణాన్ని గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేశామని, ప్రణాళిక ప్రకారం చట్ట బద్ద అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలని మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణ అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన , మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ రేణుక, మొగిలి, మాజీ కోఅప్షన్ సభ్యులు శ్రీనివాస్, డీఈ నాగేశ్వర్, ఏఈ అనిల్, మెప్మ ఏవో శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్‌లు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారులకు షాకింగ్ న్యూస్..

ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిః రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బోగస్ కార్డులు అనర్హులపై ఫోకస్ పెట్టింది. జిల్లా అధికారులు రేషన్ డీలర్ల వారీగా జాబితాలో అనర్హుల వారి పేర్లు తొలగించడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండటంతో కొంతమంది లబ్ధిదారులు బియ్యం తీసుకెళ్లడానికి ఇష్టపడేవారు కాదు. ప్రతి పథకానికి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటుడటంతో తమ పేరుపై కార్డు ఉంటే చాలని భావించారు ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నా కొందరు తీసుకెళ్లడం లేదని ఆర్మార్ గుర్తించింది. గత ఆరు నెలలుగా రేషన బియ్యం తీసుకొని వారి జాబితా తయారు చేయాలని ఆదేశించడంతో జిల్లా రెవెన్యూ పౌర సరఫరాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పెళ్లిచేసుకొని వెళ్లిన వారు, మరణించిన వారు స్థానికంగా లేని వారిని గుర్తించి ఏరివేత చేపడుతున్నారు. వచ్చే నెలలో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని ఆదేశించడంలో బియ్యం పక్కదారి పట్టకూడదనే ఉద్దేశ్యంతో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. లబ్ధిదారులు రేషన్ కార్డులో ఉన్న చిరునామాలో ఉంటున్నారా,ఎవరైన మృతి చెందారా వలస వెళ్లారా అంటూ ఆరా తీస్తున్నారు మరికొందరికి రెండు చోట్ల పేర్లు ఉండటంతో అలాంటి వారి పేర్లు ఒకచోట తొలగిస్తున్నారు. వాటిని పరిగణలోకి తీసుకొని జూన్‌లో మూడు మాసాలకు సరపడా కోటాను విడుదల చేయనున్నారు.

## నేడు మంత్రి శ్రీధర్‌బాబు పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/ముత్తారం : నేడు ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలుఘనంగా నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ సెల్ మహిళా నాయకురాలు, బిసి సెల్, ఎస్సీ సెల్ ,మైనార్టీ సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, దుద్దిల్ల శ్రీధర్ బాబు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవడానికి పదిర గ్రామంలో ఎల్లారెడ్డిపేట ఎమ్పీడీవో గుండోజు సత్యం భూమి పూజ చేసి ప్రారంభించారు. గురువారం ఆయన కార్యదర్శి బండారి సారిక అద్వర్యంలో ముగ్గు పోయగా లబ్దిదారు కొబ్బరికాయ కొట్టారు. ముగ్గురు లబ్దిదారులు కొలనూరి కవిత, ఎదునూరి బాలరాజు, ఎదురుగట్ల లక్ష్మి లకు చెందిన ఇం దిరమ్మ ఇంటినిర్మాణానికి భూమి పూజ జరిపారు.ఇళ్ళు త్వరితగతిన నిర్మించుకొన్న వారికి విడతల వారిగా లబ్దిదారుల అకౌంట్లలో జమ అవుతాయ న్నారు. కార్యక్రమంలో ఏపీవో కొమురయ్య, అసిస్టెంట్ రాజు,హౌసింగ్ ఏఈ చైతన్య రెడ్డి, మండల నాయకులు వెంకటేష్‌మూర్తి, గొల్లపల్లి శ్రీకాంత్, గ్రామ శాఖ అద్యక్షులు చెరుకు ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, పద్మారెడ్డి, కంచర్లరాజు, మాజి ఎంపీటీసీ నాగరాజు ఉన్నారు.

## శ్రీరాజరాజేశ్వర ఆలయ మూసివేతపై ప్రచారం నమ్మొద్దు

### ఆలయ ఇఒ వినోద్‌కుమార్

ప్రజా పక్షం/ వేములవాడ: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఈవో వినోద్ గురువారం మీడియాకి తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. భక్తులెవరూ ఈ వార్తలను నమ్మవద్దని,సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని ఆలయ ఈవో వినోద్ కోరారు. వేములవాడ రాజన్న ఆలయం గురించి ఎలాంటి సమాచారం అయినా అఫీషియల్ గా దేవాదాయ శాఖ నుంచి కానీ ఆలయ అధికారుల నుంచి వచ్చే సమాచారాన్ని భక్తులు విశ్వసించాలని,ఎవరు కూడా సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను విశ్వసించవద్దని అన్నారు.

## చదువుతో పాటు ఆత్మస్థైర్యం ఉండాలి




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ ః నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ బాలికల గురుకుల పాఠశాలలో జరిగినటువంటి మానవ అక్రమ రవాణాఉపాధ్యాయినులకు అవగాహన కార్యక్రమం ముగి ంపు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలల సంరక్షణ కమిటీ సభ్యులు సైమన్,సెక్టోరల్ అధికారులు సలోమీ కరుణ,ప్రవీణ్ కుమార్,స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డానియల్ హాజర్ కావడం జరిగింది.కోర్స్ డైరెక్టర్ గా ఏ రమాదేవి,రిసోర్స్ పర్సన్లుగా ప్రజ్వల సంస్థ సభ్యులు సిరాజ్,అనిల్ వ్యవహరించారు.రెండు రోజుల శిక్షణలో ప్రజ్వల సంస్థ సునీత కృష్ణ ఆధ్వర్యంలో 1996 లో స్థాపించబడి,సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు,సవాళ్లు,జరుగుతున్న విపత్కర సంఘటనలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.కేజీబీవీ వసతి గృహాల్లో, గురుకులాల్లో చదువుతున్నటువంటి వేల మంది విద్యార్థినులకు,బాలికలకు లైంగిక వేధింపుల పైన బాలికలకు సంబంధించినటువంటి అక్రమ రవాణా,పోక్సో చట్టం,జె.జె.చట్టం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పైన అవగాహన కల్పించడం కోసం 42 మంది మహ ళా ఉపాధ్యాయులను వీడియోల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది.అలాగే వారికి ప్రత్యేక మాడ్యూల్ కూడా ఇవ్వడం జరిగింది.ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు అనంతరం వారు నేర్చుకున్న అంశాల ద్వారా,విద్యార్థుల్లోపల చైతన్యాన్ని నింపి,వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి,తద్వారా సమాజంలో మార్పు తీసుకురవావడానికి ప్రయత్నం చేయాలని వక్తలు తెలిపారు. మహిళ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## నేటి పోషకుల సమావేశానికి తరలిరండి

### జిల్లా ఇన్‌చార్జి డిఇఒ ముడారపు పరమేశ్వర్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ః జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మే 30 శుక్రవారం రోజున ఉదయం పోషకుల సమావేశాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి ముడారపు పరమేశ్వర్ కోరారు.ఈ సమావేశానిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులందరినీ ఆహ్వానించాలని సూచించారు.వారితో పాటు గ్రామపంచాయతీ,మున్సిపల్ వార్డులలోని యువతీ యువకులను,స్థానిక ప్రజాప్రతినిధులను,నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించాలని కోరారు.ఈ సమావేశంలో బడి బాట కార్యక్రమం,పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుదల తదితర అంశాలపై చర్చించి తీసుకోవాల్సిన చర్యల కోరకు కార్యచరణ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని సూచించారు.ఈ సమావేశానికి పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ కూడా తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. విజయవంతం చేయాలన్నారు.

## రోళ్లు పగలని రోహిణీకార్తె..!

### నైరుతి పవనాల రాకతో భిన్నవాతావరణం



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : రోహిణి కార్తె వచ్చిందంటే రోకలిబండలు పగులుతాయని పెద్దల సామెత ఉంది. ఇదేనెల 25 తేదిన రోహిణి ఎండలు ప్రారంభం కానుండగా ఎండల తీవ్రత అంతగా లేదు.వాతావరణం పూర్తిగా భిన్నంగా తయారైంది.అకాల వర్షాలు అల్పపీడనం కారణంతో రోహిణిలో ఎండలు కొట్టకపోవడం,దీనికి తోడు నైరుతిపవనాలు రాకతో జిల్లా వాప్తంగా పూర్తిగా వాతవరణం చల్లబడింది.రోహిణి కార్తెలో గత నాలుగైదు రోజుల నుండి అకాల వర్షాలు పడ్డాయి.వాతావరణంలో చాల మార్పులు సంభవిస్తున్నాయి.అప్పుడే ఉక్కపోత,అప్పుడే వర్షాలు పడటంతో మిశ్రమంగా వాడివేడిగా ఉంటుంది. వర్షాలు కురవడంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అక్కడక్కడ మొలకలు వస్తున్నాయి.మరి కొంతమంది ఖరీఫ్ పంట సాగుకు విత్తనాలు నాటాలని రైతులు ఉవ్విళ్ళూరుతున్నారు.చివరికి రైతులకు మేలు చేస్తుందో లేదో చూడాలి మరి..

## కరెంట్ షాక్ తో మేక మృతి

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన పిట్టల ధర్మయ్య మేక కరెంట్ షాక్ తో మృతి చెందినది.బాధితుడు తెలిపిన వరాల ప్రకారం గురువారం తన మేకలను మేపడానికి తీసుకు వెళుతుండగా ఓ మేక రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు తాకడంతో కరెంట్ షాక్ తగలడంతో మేక అక్కడికక్కడే ప్రాణాలు వదిలినట్టు బాధితుడు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తెలిపాడు.మృతి చెందిన మేకకు రెండు చిన్న పిల్లలు ఉన్నాయని మేక విలువ సుమారు రూ.18 వేల వరకు ఉంటుందని తెలిపాడు .ఇండ్లకు అతి సమీపంలోని రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఎత్తు మీద లేకపోవడంతో పాటు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ లేకపోవడంతోనే తన మేక మృత్యువాత పడ్డది అన్నారు.విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు పిట్టల ధర్మయ్య కోరుతున్నారు.

## శ్రీ మత్స్య గిరీంద్ర దేవస్థాన భూమి కౌలు వేలం

ప్రజాపక్షం/శంకరపట్నంః మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో గల శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంకు సంబంధించిన భూమి కౌలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి ఆలయ భూమి 407 సర్వే నెంబర్‌లోని 0.38 గుంటల భూమికి వేలం నిర్వహించారు. కొత్తగట్టుకు చెందిన సర్వ తిరుపతి రూ.36000 పాట పాడి టెండర్ దక్కించుకున్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు బి.సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి కె.సుధాకర్, అర్చకులు శేషం మురళీధర్ ఆచార్యులు, మాధవాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/ముత్తారం/మంథని : పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలో కోరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏసీ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్, వీడియో ఎడిటర్స్ వంటి విధులు చేయువారు. ఈశ్రం. పోర్టల్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి డి. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో కార్మిక ఉపాధి మంత్రిత్వ శక్తి ఆయోజన ఫ్లిప్ కార్డ్,జోమోటో,స్విగ్గి వంటి సంస్థలలో పనిచేసే వారిని (జిఐజి) గీగు కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



ప్రజాపక్షం/సారంగపూర్ఃజగిత్యాలజిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల లక్ష్మి దేవిపల్లి గ్రామాల్లోని గురువారం ఉపాధి హామీ పనులను మండల కో ఆర్డీనేటర్ , జిల్లా విజిలెన్స్ అధికారి దేవేంధర్ రెడ్డి పరిశీలించారు. కూలీలకు 307 రూపాయల పడే విధంగా పని చేయాలని , ఉపాధి మామీ సిబ్బందికి అగ్రి అలైడ్ వర్క్ మరియు వ్యక్తిగత పనుల ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీలత, టిపి స్వప్న, పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల జాతరను విజయవంతం చేద్దాం



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ కు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ అల్లం నారాయణ లతో పాటు యావత్ తెలంగాణ జర్నలిస్టుల కృషి అని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి జర్నలిస్టుల జాతరను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, జిల్లా రమేష్, దేవరాజ్, ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కోడం గంగాధర్, హరీష్, విష్ణు, రాజేందర్, వెంకటేష్, ఇమ్రాన్, ఫహద్ పాషా, జునేద్, సల్మాన్, శ్యామ్, షోయబ్ లతోపాటు కార్యవర్గం సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌కు వెంకన్న ప్రసాదం



**ప్రజాపక్షం/వేములవాడటౌన్:** వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం, మెమొంటోను గురువారం అందజేశారు. ఇటీవలే మైలారం రాము శ్రీ తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి నుండి తీసుకువచ్చిన స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అందజేసి విదేశీ పర్యటనకు వెళ్తున్న విప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి రావాలని వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఫార్మసీ రిజిస్ట్రేషన్ ఐడీ కార్డుతో రైతుకు మేలు!

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో మండల వ్యవసాయాధికారులు రైతు పేర్ల నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు ఏలా ఉంటుందో, అదేవిధంగా ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్యను కేటాయించి కార్డు జారీ చేస్తారని, ఇందులో రైతు భూమి వివరాలు, ఆధార్ కార్డు సంఖ్యను అనుసంధానం చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి సతీష్‌కుమార్ తెలిపారు. ఈ కార్డు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఉపయోగపడ్తుందన్నారు. ముఖ్యంగా పీఎం కిసాన్ లబ్ధి కోసం ఫార్మసీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకరం, ఆధార్ కార్డుకు లింక్ చేయబడిన సెల్‌ఫోన్ నెంబర్ వివరాలను అందజేస్తే ఫార్మసీ రిజిస్ట్రేషన్ ఐడీ కార్డును జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి రమేష్ పాల్గొన్నారు.

## నేడు బసంత్‌నగర్‌లో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/గోదావరిఖని:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పుట్టినరోజు పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్ టోల్‌ప్లాజా వద్ద రక్తదానం శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య తెలిపారు. టోల్‌ప్లాజా, కెఎఫ్‌టి కార్మికులతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా తిరంగా ర్యాలీ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పహాల్గామ్ సంఘటన విషయంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో భారత్ సైనికులు సాదించిన విజయానికి సంఘీభావం తెలుపుతూ జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు యదగిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాద సంస్థలు అయిన జైష్ ఏ మహమ్మద్, ఐసిస్ లాంటి తీవ్ర వాద సంస్థలు పహాల్గామ్ లో హిందూ పర్యాటకుల మీద దాడి చేయడం హేయమైన చర్య అని దానికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను, ఎయిర్ బేస్ లను పేల్చేయడం శుభపరిణామం అని తీవ్రవాదాన్ని మట్టుబెట్టడంలో భారత ప్రభుత్వం సైనికులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం వల్లనే 170 మంది ఉగ్రవాదులను, 40 మంది పాక్ సైనికులను మట్టుబెట్టారని ఆయన అన్నారు.భారత సైన్యంలో ఇద్దరు మహిళా కమండోలు చూపిన తెగువ అనిర్వచనీయంని పాకిస్తాన్ ను అంతమొందించడానికి ఇద్దరు మహిళలు సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ లు కాళికాదేవి అవతారం ఎత్తి ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినారని తెలిపారు.బిజెపి మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు నిజామాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుకుల సదాశివ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ జిల్లా కోశధికారి సుంకేట దశరథ రెడ్డి జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి సాంబరి కలవతి పట్టణ అధ్యక్షులు మమత జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు ఇంటేని రమేష్ బీజేపీ మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ ఉన్నారు.

## గోవుల అక్రమ రవాణాను అరికడతాం



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో 07 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.గురువారం ఆమె గంజాల్ టోల్ ప్లాజా,కొండాపూర్ చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ చెక్ పోస్టులు 24*7 పర్యవేక్షణలో ఉంటాయని, పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ పేర్కొన్నారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు.నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని,గోవుల రవాణాకు సరైన ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అని ఎస్పీ స్పష్టం చేశారు.సరిహద్దుల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.సోషల్ మీడియాపై నిఘా ఉంటుందని,మత సామరస్యానికి భంగం కలిగించే పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత పెద్దలతో శాంతి సమావేశాలు నిర్వహించి,పండుగలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అక్రమ రవాణా చేసే వారి వాహనాలను జప్తు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఓ కుటుంబానికి భద్రత




**ప్రజాపక్షం/కరీంనగర్ః** టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా ఓ కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ హెడ్ భరణి యారడ, కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ రెడ్డి ఆద్వర్యంలో ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబానికి ఒక కోటి 90 లక్షల బీమా సొమ్మును నామిని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సంవత్సరం జనవరి 17న రూ.1,25, 127 చెల్లించి సాయి కుమార్ గౌడ్ అనే వ్యక్తి టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోగా మూడు నెలల వ్యవధిలోనే మార్చి 9న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అన్ని డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మే 19న క్లెయిమ్ మొత్తం కోటి తొంబై లక్షల రూపాయలు నామినీ అయిన అంకం గారి ప్రసన్న ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు నెలల్లోనే అనుకోని ప్రమాదంలో మరణించినప్పటికీ పరిహారపు మొత్తాన్ని అతి తక్కువ సమయంలో కేవలం రెండున్నర నెలలోనే అందజేశారు. ఈ సందర్భగా జోనల్ హెడ్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడుతూ ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుందన్నారు. ప్రతి కుటుంబ పెద్ద జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి అని అన్నారు. పిల్లల చదువులకు, వయసు పైబడిన తల్లిదండ్రులకు, కుటుంబ అవసరాలకు బీమా సొమ్ము ఎంతో రక్షణ ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్, ఆదర్శ్ కుమార్, లీడర్స్, రాయపోలు ప్రసాద్, దూలం రమేష్, గూడెల్లి రాజు, నరేందర్ రావు, అడ్వైజర్లు, షేర్‌పల్లి ఆంజనేయులు, విద్యాసాగర్, వెన్నల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా కు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేసి కాపాడాలని గురువారం మల్లన్న పేట గ్రామస్తులు,తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవడంతో గ్రామం లో ఐకెపి నిర్వహణకు స్థల కొరత ఏర్పడిందని,ఈ భూమి కబ్జాకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేస్తే ఇట్టి భూమి ఐకెపి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మార్వోకు వివరించారు. ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, గ్రామస్తులు బేరా కిషోర్, సిద్దెంకి రమేష్, కళ్లెం బాలలింగు, భీమ మహేష్,మద్దెల గోవర్ధన్,కడమండ సుధాకర్,కమ్మరి రాజేశం,చేకూట రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యమూర్తి..రాణి అహల్యాబాయి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** అంటరానితనం,అసమానతలు, మూఢనమ్మకాలపై మహిళల్లో చైతన్యం నింపిన గొప్ప యోధురాలు అని రాణి అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలోని గొల్లపెల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం స్వయం సహాయక సంఘాల మహిళాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఇంతవరకు పుణ్యశ్లోక బిరుదు పొందినవారు ఆది శంకరాచార్యులు, అహల్యబాయి మాత్రమేనన్నారు. స్వయం సహాయక బృంద సభ్యులను సన్మానించారు. కమిటీ సభ్యులు సాంబారి కళావతి, దురిశెట్టి మమత, స్థానిక మహిళ మోర్చ అధ్యక్షులు సల్లురి శిరీష బిజెపి నాయకులు మారం గణేష్,చందు,రంగు మహేందర్, శెట్టి మధు, తవుటు రాము మహిళలు పాల్గొన్నారు.

## జూన్ 1న సైకిల్ ర్యాలీ

**ప్రజాపక్షం/కరీంనగర్ః** రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 1న ఉదయం 5.30 గంటలకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కెఆర్‌సిఏ సైక్లిస్ట్ సంఘం అధ్యక్షుడు ఐవిహై పాఠశాల వ్యవస్థాపకుడు పసుల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టు సమీపంలో ఏజె పెడల్స్ సైకిల్ స్టోర్ నుంచి ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు.

## పెద్దపల్లిలో తిరుపతి రైలు హాల్ట్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** కరీంనగర్‌తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 12762/61 రైలు పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో హాల్ట్ పునరుద్ధరించనున్నట్టు ద.మ.రై జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెద్దపల్లి బైపాస్ లైన్ పనులు జరుగుతున్నప్పటికి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. కాగా, పెద్దపల్లిలోతిరుపతి రైలు పునరుద్ధరణ పట్ల రైలు ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయి మందిరంలో అన్నదానం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణ రైల్వేస్టేషన్ ఎదురుగా గుట్టపై ఉన్న శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో భక్తులకు గురువారం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. దాతలు మహంకాళి లక్ష్మి, కృష్ణంరాజు, సుధాకర్‌రెడ్డి, గోపు శంకర్, ఉపేందర్‌ల సహకారంతో అన్నదానం చేపట్టినట్లు సాయిబాబా మందిరం కమిటీ ఛైర్మన్, తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ తెలిపారు.

# జీజాబాయి లాంటి మాతృమూర్తులు తయారవ్వాలి

విశ్వ మాంగళ్య సభ
దక్షిణ భారత ఇన్‌చార్జి గాయత్రి



**ప్రజాపక్షం/బైంసా :** నేటి ఆధునిక భారతంలో జీజాబాయిలా మాతృమూర్తులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని విశ్వ మాంగళ్య సభ దక్షిణ భారత ఇంచార్జి గాయత్రి లోష్టే అన్నారు. గురువారం ఆమె బైంసాకు వచ్చిన సందర్భంగా మాట్లాడారు. విశ్వ మాంగల్య సభ ఆధ్వర్యంలో మహిళలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాతృత్వ భావనను చైతన్యం కలిగించేందుకే మాతృనిర్మాణ కార్యం ప్రారంభించడం జరిగిందన్నారు.సభా ఆధ్వర్యంలో మహిళలకు ధ్యానం, ప్రాణాయామం, యోగ, శ్లోకాలు, నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందులో అనేక విభాగాలు ఉన్నాయని, ఈ విభాగాలతో మహిళల్లో దేశభక్తిదని పెంపోందింపచేయడం, విద్యార్థి దశ నుంచే బాలికలకు మాతృత్వంపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. జీజాబాయి, ఝాన్సీ రాణి, అహల్యబాయి హోల్కర్, పూలే సావిత్రిబాయిలాంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేణి, బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి, పట్టణ అధ్యక్షులు రావుల రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్,మాజీ కౌన్సిలర్లు సువర్ణ పోశెట్టి, గౌతం పింగ్లే, సాహెబ్‌రావ్, నాయకులు కాసరోళ్ల ప్రవీణ్, అనిల్ రఘువీర్ తదితరులు ఉన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు గొప్పవని ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌ను సంస్థ ఛైర్మన్ సాయిబాబా, వారి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ మునిసిపాలిటి పెర్కిట్ శ్రీరామకాలనీ, గంగా ఆసుపత్రి పక్కన శ్రీ నటరాజ నృత్యనికేతన్ కార్యాలయంలో ఆర్మూర్ బాధ్యులు బాశెట్టి మృణాళిని, మధు ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ ప్రోగ్రామ్‌లో రాజశేఖర్ మాట్లాడుతూ మన నిత్యజీవితంలో ఎన్నో గుళ్ళు, గోపురాలు దర్శించుకుంటాం, రోజు మన దేవుళ్ళను పూజిస్తుంటాం కానీ, ఎదుటివారికి కనీసం మాట సహాయమో, చేతసాయం లేకుండా మనం ఎందరు దేవుళ్ళకు రోజు మొక్కినా వృధానే. అందుకే ప్రార్తించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నా..అని మహానుభావుల మాటలను గుర్తు చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చి ఎందరో అనాథలకు, నిరుపేదలకు, ఆపన్నులకు, యాచకులకు, గరిబులకు, పిచ్చివాళ్లు, రోడ్డుపై వదిలివేసిన వారికి ఇందూరు స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి వారికి రోజు అన్నంపెట్టి ఆదుకుంటున్నారు. ఇది చాలా కష్టమైన, అద్భుతమైన కార్యక్రమం. నేను ఎంత కీర్తించినా తక్కువే. రోజు అన్నదానం చేయడం అంటే అదొక యజ్ఞంలాంటిది, అది కాకుండా అనాథలకు, మతిస్థిమితం లేనివాళ్లకు ఆరోగ్య సమస్యలు వచ్చినా దవాఖానాకు తీసుకెళ్ళి చూపించడం, కొత్త బట్టలు ఇవ్వడమే కాకుండా శుభ్రంగా గడ్డాలు, తల వెంట్రుకలు తీయడం చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా అనాథలు రోడ్డుపై



చనిపోతే వారి స్వంత కొడుకుగా దహన సంస్కారం చేయడం మీ గొప్ప మనస్సుకు నా నమస్కారం. 120 మంది అనాథలకు దహన సంస్కారాలు చేయడం.. అందులో హిందువులే కాకుండా క్రిస్టియన్‌లు, ముస్లింలకు చేయడం, హిందువులకు సంబంధించి వారి స్వంత కుమారులుగా కర్మకాండ పిండ ప్రదానం కాశికి వెళ్ళి చేయడం మహా అద్భుతం. ఈ రైస్‌బ్యాగ్ ఛాలెంజ్‌కు తనవంతుగా రాజశేఖర్ ఆర్తిక సహాయం చేశారు. కార్యక్రమంలో అర్గుల్ సురేష్, రాంప్రసాద్, కొండి రాంచందర్, సడక్ ప్రమోద్, శ్రీరామ్ సత్యనారాయణ, ఇస్తాకొద్దీన్, దాసరి గోపి పాల్గొన్నారు.



## శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలి

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్ తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అలాగే వాటి సమాచారాన్ని మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలని ఆయన కోరారు. ఈ మేరకు గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో శిథిలావస్థలో ఉన్న కొన్ని ఇళ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ప్రజలు సహకరించి తమ ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు..

**ప్రజాపక్షం, భీమ్‌గల్ (ముప్కాల్):** కాంగ్రేస్ నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బయపడేది లేదని ప్రజల పక్షానపోరాడటానికి ఎప్పటికి ముందుంటామని డిసిసిబి డైరెక్టర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగంపేట శేఖర్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు ముప్కాల్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సోషల్ మిడియా కార్యకర్త జోగు నర్సయ్య కుపోలీస్‌లు నోటీసుల పేరుతో వేధిస్తున్నారన్న సమాచారంతో కార్యకర్తలతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులు కాగ్రెస్ నాయకలు చెప్పు చేతుల్లో ఉన్నారని వారు చెప్పిన వారిపై నోటీసులు, కేసుల పేరుతో వేధిస్తున్నారని మండిపడ్డాడు. ప్రజల పక్షాన పోరాడిన వారిపై అక్రమంగా కేసులు పేడితే నియోజకవర్గంలో ప్రతి పోలీస్ స్టేషన్‌కు వందల మంది కార్యకర్తలతో తరలివస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల కోసం ఎస్‌బిఐలో ప్రత్యేక కౌంటర్

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకులో ప్రత్యేక కౌంటర్ నం.1 ప్రారంభించామని బ్యాంకు మేనేజర్ రవికుమార్ తెలిపారు. గురువారం విశ్రాంత ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, ఇకపై బ్యాంకుకు వచ్చే పెన్షనర్లు తమ లావాదేవీలు, ఇతర సమస్యల కోసం కౌంటర్ నం.1 ద్వారా సేవలు పొందాలని సూచించారు. పెన్షనర్లు రుణాలు పొందాలంటే 76 సంవత్సరాల వయస్సులోపు ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇన్సూరెన్స్‌తో అధిక లాభాలు పొందవచ్చని వివరించారు.

బ్యాంకు మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ భాను



ప్రకాశ్‌లకు విశ్రాంత ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కర్ణాగౌడ్, ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్షులు రమేష్, విశ్రాంత ఉద్యోగులు లింగయ్య, వినోద్, రామారావు, వెంకటేశ్వర్లు, ప్రదీప్ దేశ్‌ముఖ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నిధులు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించరా..?

బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యురాలు పడకండి రమాదేవి

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలోని పెండ్పల్లి రహదారి నిర్మాణానికి 9 నెలల క్రితమే నిధులు మంజూరైన ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తులు పడుతున్న అవస్థలను తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యురాలు పడకంటి రమాదేవి గురువారం గ్రామానికి వెళ్లి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిధులు మంజూరై 9 నెలలైనా కూడా అధికారులు నాయకులు రోడ్డు నిర్మాణం చేపట్టకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలవడానికి అడ్డదిడ్డంగా హామీలు ఇచ్చిన ప్రజా ప్రతినిధులు నిధులు మంజూరైన కానీ రోడ్డు నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేయకపోవడం విడ్డూరమన్నారు. వారం రోజులలో రోడ్డు నిర్మాణ పనులు



చేపట్టకపోతే, స్థానికుల విన్నపం మేరకు గ్రామస్తులతో కలిసి వావల్పాడ్ జాతీయ రహదారిపై నిరసన చేపడతామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మొలకెత్తిన ధాన్యాన్ని రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ కార్యకర్తలు అట్టోలి రాజు, గంగయ్య, గ్రామస్తులు ఉన్నారు.

## చలో బోరిగాం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ముధోల్ మండలం రాళ్ల బోరిగాం గ్రామంలో దళితుల పైన జరిగిన దాడిని నిరసిస్తూ ఈనెల 30న జరిగే చలో బోరిగాం కార్యక్రమం గోడ ప్రతులను విడుదల చేయడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంబేద్కర్ యువజన సంఘం మండల గ్రామ కమిటీ నాయకులు సంఘ మండల గ్రామ కమిటీ నాయకులు సంఘ సభ్యులు అందరూ కూడా 'చలో బోరిగాం' కార్యక్రమంలో పాల్గొని అక్కడ అగ్రవర్గాల వారిచే దాడికి గురైన వారికి భరోసా కల్పిస్తూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తొలగించిన బుద్ధుని విగ్రహస్థానంలో తిరిగి నూతన కాంచన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కుంటోల్ల వెంటస్వామి, బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు కాంతం మురళి, ఉపాధ్యక్షుడు పురుషోత్తం, ఆకుల రమేష్, సేపూరి సిద్దార్థ, సాదం అశోక్, మేస సతీష్, కిరణ్, రొడ్డ గంగన్న, గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

### చలో బోరేగాం కార్యక్రమానికి పిలుపునిచ్చిన పలు సంఘాలు

**ప్రజాపక్షం/ముధోల్ :** నేడు (శుక్రవారం) నిర్వహించే చలో బోరిగాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఓయూ మాల విద్యార్థి జేఏసీ, పలు సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం చలో బోరిగాం కార్యక్రమంలో



తీసుకోవాల్సిన ప్రక్రియలపై చర్చించారు. ఇటీవల మండలంలోని బోరిగాం గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో బుద్ధుని విగ్రహం తొలగింపుతో వివాదం మొదలైంది. అమాయకులైన దళితులపై దాడిని నిరసిస్తూ గత కొన్నిరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. దీంట్లో భాగంగానే శుక్రవారం రోజు నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాల విద్యార్థులు, విద్యావంతులు, కళాకారులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు నామ సైదులు, హరీష్, శివ, అఖిల్, అనిల్, శ్రీకాంత్, ప్రదీప్, ముత్యం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల సెక్రటరీ వ్యాఖ్యలపై దుమారం

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు టాయిలెట్లు కడిగితే తప్పేంటని తెలంగాణ గురుకుల సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిణి ఒక వీడియోలో మాట్లాడటం దళిత విద్యార్థులను అవమాన పరచడమేనని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిలకర రాజనర్సు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకులాలలో విద్యార్థులు వారి గదులు వారే శుభ్రపరుచుకోవాలని, అలాగే వారి బట్టలు వారే ఉతుక్కోవాలని, వారి కొచ్చి ఎవరైనా చేస్తారా, వారేమైనా పై కులం నుండి వచ్చారా అని విద్యార్థుల పట్ల అవమానకరంగా మాట్లాడిన గురుకులాల సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిణిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. నేడు ఎస్‌సి గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే మీరు గురుకుల పాఠశాలలకు సెక్రటరీగా ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగ స్థానాల్లో గౌరవప్రదంగా ఉండాలని, చదువు ద్వారానే ఒక సామాన్యుడు అసామాన్యుడిగా మారి సమాజంలో గౌరవం పొందుతారనే విషయం ఉన్నత చదువులు చదివిన మీలాంటి అధికారికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు ఉన్నత చదువులు చదవడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలతో ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు వెచ్చించి గురుకుల పాఠశాలలు కట్టించి వేలాది రూపాయల జీతాలు ఇస్తూ మిమ్మల్ని నియమిస్తే, మీరు ఇలా గురుకుల విద్యార్థుల పట్ల అత్యంత అవమానకరంగా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఎస్‌సి గురుకుల పాఠశాలల సొసైటీ సెక్రటరీగా ఎస్‌సి సెక్రటరీని మాత్రమే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గంగారపు రమేష్, కుషణపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శి మృతి పట్ల సంతాపం

**ప్రజాపక్షం / తాండూర్ :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎర్రోజుల చంద్రమౌళి ఆకస్మిక మరణం పట్ల తాండూర్ మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం చంద్రమౌళి గుండెపోటుతో మరణించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. గతంలో చంద్రమౌళి తాండూర్ మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఈ సంతాప కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ అనిల్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో అమ్మ ఆదర్శ పాఠశాలలు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ ఎఓ కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక



సదుపాయాల కల్పనకు చేపట్టిన మన ఊరు మన బడి పథకం కింద పనులకు బిల్లులు రాక నిలిచిపోయాయని ఆరోపించారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో వర్షపు నీరు కురిసే అవకాశం ఉందని, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ మూత్రశాలలు, వంట గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పనుల నిర్మాణం వేగవంతం చేసి నాణ్యమైన విద్య, భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు.

# మంచిర్యాల అభివృద్ధికి సహకరిస్తాం

### బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి



**ప్రజాపక్షం / మంచిర్యాల ప్రతినిధి :** మంచిర్యాల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి తాము సిద్ధంగా ఉన్నామని బిజెపి నాయకులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఎ, ఎంపి కలిసి ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తీసుకొస్తే, నిధులు తెచ్చే బాధ్యత తమదేనని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల మంచిర్యాల, అంతర్గాం వంతెనకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇవ్వాలని ఎంఎల్‌ఎ ప్రేమ్‌సాగర్‌రావు కోరడంపై రఘునాథ్ వెరబెల్లి గురువారం జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం నుంచి నిధులు రావడానికి ఒక నిర్దిష్ట ప్రక్రియ ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి డిపిఆర్ తయారు చేసి సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖకు పంపాలని తెలిపారు. అయితే, ఈ విషయంలో ఎంఎల్‌ఎకు కనీస అవగాహనలేదని విమర్శించారు. మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం డిపిఆర్ పంపాక, ఎంఎల్‌ఎ, ఎంపి కలిసి వస్తే కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ తీసుకొని, ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి నిధులు తెచ్చే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. వంతెన మాత్రమే కాకుండా, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇతర అభివృద్ధి పనులకు కూడా కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ కింద స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా మంచిర్యాలలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి కూడా కేంద్రం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. అయితే, కేంద్ర నిధులు రావాలంటే రాష్ట్రం నుంచి డిపిఆర్ పంపి, ఎంపి, ఎంఎల్‌ఎ కలిసి రావాలని కోరారు. ఎంఎల్‌ఎ వ్యక్తిగత విమర్శలు మానుకొని అభివృద్ధి కోసం కృషి చేయాలని హితవు పలికారు. మంచిర్యాల అభివృద్ధికి తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు తమ కుటుంబంలో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించినట్లు నిరూపించాలని రఘునాథ్ సవాల్ విసిరారు. మంచిర్యాల, అంతర్గాం వంతెన నిర్మాణం ఆలస్యం కావడానికి దివాకర్‌రావే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు పురుషోత్తం, అశోక్, వెంకటకృష్ణ, కృష్ణమూర్తి, గురువయ్య, ప్రభాకర్, సతీష్ రావు, మధు, లచ్చన్న, శ్రీదేవి, వెంకట రమణరావు, రాజ్‌కుమార్, రమేష్, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి 18 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు

**ప్రజాపక్షం / తాండూర్ :** తాండూర్ మండలంలో జూన్ 3వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు భూ భారతి చట్టం ద్వారా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జ్యోత్స్న తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గాలపై రైతులకు అవగాహన కల్పించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. సదస్సుల కోసం తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్లు తమ సిబ్బందితో రెండు బృందాలుగా ఏర్పడి ఉదయం నుంచి



సాయంత్రం వరకు గ్రామ సభల ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని వెల్లడిం చారు. జూన్ 3న పెగడపల్లి, ద్వారకాపూర్, 4న రేపల్లెవాడ, కాసిపేట, 5న అన్నారం, కత్తెర్ల, 6న బల్హానపూర్, రాంపూర్, 9న అబ్బాపూర్, బోయపల్లి, 10న నర్సాపూర్, మదనాపూర్, 11న కొత్తపల్లి, గోపాల్ నగరం, 12న మాదారం, చంద్రపల్లి, 13న గంపలపల్లి, వెంకాయపల్లి, 16న చౌటపల్లి, రేచిని, 17న కిష్టంపేట, అచలాపూర్, 18న తాండూర్, అంకపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులకు హాజరై తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించి పరిష్కరించుకోవాలని కోరారు.

## 30 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** మంచిర్యాల నియోజకవర్గంలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీలో బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంఎల్‌ఎ నడిపెల్లి దివాకర్ రావు కృషి ఫలితంగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మంజూరు చేసిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, లక్షెట్టిపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ నల్మాస్ కాంతయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,



నాయకులు, కార్యకర్తలు, బిఆర్‌ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### కాగజ్‌నగర్ నూతన తహసీల్దార్‌గా
## మధుకర్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండలం నూతన తహసీల్దార్‌గా ఎం. మధుకర్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఎఒగా విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన టి. కిరణ్‌కుమార్ జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ మధుకర్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ మండలంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తాని తెలిపారు. అనంతరం నూతన తహసీల్దార్ మధుకర్‌ను కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు ఘన స్వాగత సన్మానం

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రహీముద్దీన్‌కు గురువారం ఘన స్వాగతం లభించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్ ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ షకీల్ మాట్లాడుతూ తహసీల్దార్ రహీముద్దీన్ తమ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన అనుభవం, నిబద్ధత, ప్రజలకు సేవ చేయాలనే తపన ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తాము నమ్ముతున్నామన్నారు. భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ కార్యకలాపాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటివి సజావుగా సాగి ప్రజలకు మరింత చేరువవుతాయని ఆశిస్తున్నామన్నారు. తమ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని, అందరికీ న్యాయం చేకూరుస్తారని తాము విశ్వసిస్తున్నామని తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, సోషల్ వర్కర్ ఇఫ్ఫాత్ హుసేన్, సియాసత్ స్టాఫ్ రిపోర్టర్ అబ్దుల్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రైల్వే వంతెన నిర్మాణ పనులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల రైల్వే వంతెన గత నాలుగైదు సంవత్సరాల క్రితం అధిక వర్షాలు పడటంతో గ్రామంలోని అతిపెద్ద చెరువు అయినా ముసలమ్మ చెరువు, అలాగే గ్రామంలోని కుంటలు అధిక వర్షపాతానికి నిండి అలుగులు పారడం వల్ల చెరువు కుంటల నుంచి వచ్చిన నీరు మొండి వాగు గుండా ప్రవహిస్తుంది. ఆ మొండివాగు నీటి ప్రవాహానికి రైల్వే వంతెన కొట్టుకుపోయింది. దీంతో స్థానిక ప్రజలు ఎంటీబీఎఫ్ నాయకుడు మూన్ నివాసి మాల గత నాలుగైదు సంవత్సరాల నుంచి ఎన్నోసార్లు రైల్వే అధికారులకు, నాయకులకు మోర్తాడ్‌లోని రైల్వే వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇక్కడ రైల్వే వంతెన నిర్మిండం కోసం 90లక్షల రూపాయలు మంజూరు చేయడంతో రైల్వే అధికారులు మొండి వాగులో పైపులు వేసి రైల్వే వంతెన నిర్మించడం పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఇప్పుడు ఇక్కడ వర్షాలు పడినట్లయితే ఇంకో 20రోజులలోపు పనులు పూర్తవుతాయని ఇక్కడ వంతెన నిర్మాణ పనులు చేస్తున్న వారు తెలిపారు.

## ఇప్పల్ నావేగాన్ గ్రామస్తులకు అండగా ఉంటాం

### బిజెపి నాయకుడు అరిగెల నాగేశ్వరావు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ మండలంలోని ఇప్పల్ నావేగాన్ గ్రామస్థులకు అండగా ఉంటామని బిజెపి సీనియర్ నాయకులు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు పేర్కొన్నారు. గ్రామాన్ని ఖాళీ చేయాలని కొందరు భూస్వాములు కొంతకాలంగా గ్రామ ప్రజలను బెదిరిస్తున్నారని తెలుసుకున్న ఆయన గురువారం ఆ గ్రామాన్ని సందర్శించారు. గత వంద సంవత్సరాలుగా ఈ గ్రామం ఇక్కడే ఉందని, దీనిని ఎక్కడికీ తరలించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుంకరి పెంటయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ రుకుం ప్రహ్లాద్, నాయకులు ఐలవేని సంతోష్, శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తాం

## ఎంసిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి నర్ల చంద్రశేఖర్




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ప్రజా పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తాం ఎంసిపిఐ రాష్ట్ర నూతన కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ అన్నారు. వరంగల్ పట్టణంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ పోగుల ఆగయ్య నగర్‌లో ఈనెల 26వ తేదీన ప్రారంభమైన ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు 27, 28 తేదీలలో 16 జిల్లాల నుండి 231మంది పాల్గొనగా అందులో మహిళ ప్రతినిధులు 29 మంది ప్రతినిధులతో ఘనంగా నిర్వహించారని, ముగింపు సందర్భంగా వరంగల్ నగరం వెంకట్రామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహాసభల తీర్మానాలను తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని చంద్రశేఖర్ ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించిన బిజెపి దేశ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఫలితంగా కార్మిక ,కర్షక, విద్యార్థి, ఉద్యోగ మేధావులలో సైతం ప్రభుత్వంపై పెరిగిపోతున్న అసంతృప్తి నుండి ప్రజల దృష్టి మలీల్చేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించి ప్రజలలో దేశభక్తిని రెచ్చగొట్టడం, ఆపరేషన్ కగారు పేరుతో ఈ దేశ పౌరులను, సభ్యులను వేటాడి చంపి, కనీసం చంపబడ్డ వారి శవాలను వారి కుటుంబ సభ్యులకు కూడా ఇవ్వకుండా పోలీసులతో తగలబెట్టించడం లాంటి చర్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటేనే పౌరులు బెదిరిపోయే విధంగా చేస్తూ కేంద్ర పాలకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరములు పరిపాలించి ప్రజా అసంతృప్తిని కెసిఆర్ మూటగట్టుకుంటే ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అదే స్థాయిలో అసంతృప్తిని ఎదుర్కొంటున్నదన్నారు. ఈ ప్రభుత్వ పని విధానము ఇలాగే ఉంటే ఈ అసంతృప్తిని బిజెపి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నది అదే గనుక జరిగితే తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అవుతుందన్నారు. అలా జరగకూడదు అనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలలో మాత్రమే ప్రజాపాలన అనకుండా ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ కార్యదర్శిగా ఎన్ చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులుగా లింగంపల్లి శ్రీనివాస రెడ్డి, మోర్తాల చందర్ రావు, సింగతి సాంబయ్య, పానుగంటి నర్సయ్య, మాదం తిరుపతి, మాడిశెట్టి అరుణ్ కుమార్‌లు రాష్ట్ర కమిటీ సభ్యులుగా తాటికొండ రవి, సంద గణేష్, మాలోతు రాజేష్ నాయక్, పెద్ది సూరి, నాచారం శేఖర్ మరో ముగ్గురుని భవిష్యత్తులో కో ఆప్షన్ సభ్యులుగా చేసుకోవాలని, బాషికార్ల బాబు ని శాశ్వత ఆహ్వానితులుగా నిర్ణయిస్తూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించింది.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన కలకొండ శ్రీనివాస్‌కు సిఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా రూ .68వేల విలువ గల రెండు చెక్కులను వారి కుమారులు కలకొండ సతీష్, రమేష్‌లకు గురువారం అందించారు. యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, బుధరావుపేట మాజీ ఎంపిటిసి బిక్కి లింగమ్మ, మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్‌కె లాల్ సాహెబ్, ఎన్ఎస్‌యూఐ ఖానాపూర్ మండల ఉపాధ్యక్షుడు నరబోయిన మహేష్, సీనియర్ నాయకులు చాంద్ పాషా, ఖమ్మం జానీ మారగాని లింగయ్య, సోమ దామోదర్, చెడిపాక యాకయ్య, షరీఫ్, యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండలంలోని రాఘుంపేట గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకుడు భూక్య రెడ్యానాయక్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య బాధిత కుటుంబాన్ని గురువారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఐలయ్య, రాజేశ్వరరావు, గుండం రామకృష్ణ, గుగులోతు కిషన్, గుగులోతు రమేష్, భూక్య జితేందర్, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేపట్టాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌టియూ (న్యూ) తెలగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేషం,ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డిలు డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆధ్వర్యంలో జూన్ 1న నర్సంపేట లోని సిటిజన్ క్లబ్ లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న కగార్ ఆపరేషన్ ను వెంటనే ఆపాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరుతూ తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంకేఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు జరిగే సదస్సును ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఆదివాసీల పైన, గిరిజనుల పైన, ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్య భారతంలోని ఆదివాసీల పైన మారణకాండను మోదీ, షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ముఖ్యంగా ఆదివాసీలను అడవుల నుండి కాళీ చేయించేందుకు పూనుకుంటున్నాయి. అక్కడ జీవిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలను తగలబెడుతున్నాయి. వారందరిని బేస్ క్యాంపులో బందీలుగా నిర్బంధిస్తున్నాయి. సాల్వాజుడుం ఆపరేషన్ కగారు పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసులను ఎన్‌కౌంటర్ల పేట హత్య గావిస్తున్నాయి. ఆదివాసి జాతిని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హత మారుస్తున్నాయి. ఈ క్రూరమైన హత్యాకాండను భారతదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మేధావులు, ఉద్యమకారులు, ఆలోచనపరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నాము. జూన్ 1న తెలంగాణ రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో సదస్సును నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా ఏఐకేఎంకేఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న, అరుణోదయ సాంస్కృతిక రథసారధి చైర్మన్ మలక్క, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, పజా కవి యోచన తదితర నాయకులు హాజరైప సంగిస్తారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోర్ర ఆనంద్, ఈర్ల పైడి, జిల్లా నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమారస్వామి, బర్ల గౌరన్న, కడారీ సురేష్, కొమ్ముక రవి, బానోత్ రాజు, బానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/రాయపర్తి :** పాలకుర్తి నియోజక వర్గానికి 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు గురువారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతిత్ హమ్యా నాయక్ తో కలసి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి రెండు వందల కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి ఫలితంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేసినట్లు



తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో గ్రామీణ పేద గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సైతం నాణ్యతమైన విద్య అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, నంగు నూరి అశోక్, భూక్య సమ్మయ్య, ఎసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎండీ అఫ్రోజ్,చిర్ర మల్లయ్య,కుంట రమేష్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,చెవ్వ కాశీనాదం,ఎస్ కె రఫీక్,గుగులోత్ యాకుబ్, నేతా వత్ కిషన్,చెడుపాక వెంకట్, పిరాని ప్రవీణ్,బండి రాజేంద్ర ప్రసాద్,ఉబ్బని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం రూ. 26000 వేలు చెల్లించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26000 వేలు చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 4కోడ్లు రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనం రూ. 26000 వేలు చెల్లించాలని, చాలా తక్కువ వేతనాలు చెల్లిస్తూ కేంద్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రెగ్యులర్ ఉద్యోగులకు బేసిక్ వేతనాన్ని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ ,హెల్త్ ఇన్సూరెన్స్ ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 09న జరిగే సమ్మెలో భాగంగా హైదరాబాద్ ఇందిర పార్క్ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## క్రమంతప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలి

### సాయిబాబా మందిరం చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుని వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ అన్నారు. గురువారం ఆదిత్య బిర్లా ఫౌండేషన్ సహకారంతో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో సుమారు 160 మందిని వివిధ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస మాట్లాడుతూ నెలలో రెండుసార్లు క్రమం తప్పకుండా ఈ మొబైల్ వైద్య సేవలు మందిరంలో అందుబాటులో ఉంటాయని అవసరం మైన ఈ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అబ్బు ప్రసాద్ రెడ్డి, ఫౌండేషన్ సిహెచ్‌ఓ నవీన్, సిబ్బంది లక్ష్మి , సరిత, అచ్యుత్ తదితరు లు పాల్గొన్నారు.

## మీ–సేవ కేంద్రాలలో రుసుము అదనంగా తీసుకుంటే చర్యలు

### ఇడిఎం శ్రీకాంత్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

# జూన్ 2న రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు

## కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: జూన్ 2న జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమన్వయ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.వేడుకలకు ప్రజా ప్రతినిధులు,ప్రముఖులను ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.వేదికను పూల తో అలంకరించి,ప్రోటోకాల్ నిబంధనల మేరకు సీటింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు విద్యార్థుల ద్వారా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు,దేశ భక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంటులు,షామియానాలు,తాగునీరు,అల్పాహారం,పండ్ల సరఫరా నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు.పరిసరాలలో శుభ్రత పాటించాలని,పోలీస్,అగ్నిమాపక శాఖల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.వైద్య శాఖ అత్యవసర మందులతో సహా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం సహా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్,డిఆర్ఓ రత్న కళ్యాణి,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపిని కలిసిన సిపి సాయిచైతన్య

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయాన్ని రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా సీపీ సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిసారు. డీజీపీకి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం..



ప్రజాపక్షం/నేరడిగొండ: మండల కేంద్రంలోని పలు విత్తనాల షాపులను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణం లలోని సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలను ఎక్కువ ధర కు విక్రయించిన, నకిలీ విత్తనాలను విక్రయించిన చర్యలు తప్పవని అటువంటి చర్యలకు పాల్పడిన వారి లైసెన్స్ లు రద్దు చేస్తామని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సంబంధిత డీలర్లకు సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి అందులో విక్రయ దారుడు పేరు సంతకం రైతు పేరు విత్తనం యొక్క రకం బ్యాచ్ నంబర్ గడువు తేదీ నికర ధర కంపెనీ పేరు ఉన్నాయో లేదో ఒకసారి సరి చూసుకోవాలని అలాగే బిల్లులను పంట కాలం పూర్తయ్యేంతవరకు దాచి పెట్టుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కృష్ణవేణి,పాల్గొన్నారు.

## శ్రీజగన్నాథపూర్తి మండప నిర్మాణ పనులు షురూ



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జూన్ 27న శుక్రవారం శ్రీ జగన్నాథ రథయాత్ర నగరంలో ఘనంగా నిర్వహించనున్నామని ఇస్కాన్ జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ సిద్ధబలరాం దాస్ అన్నారు. గురువారం ఇస్కాన్ ఆధ్వర్యంలో జూన్ 20 నుంచి 27 వరకు జరగనున్న 8వ జగన్నాథ రథయాత్ర, భాగవత సప్తాహ ఉత్సవాలు నేపథ్యంలో ఉదయం 9 గంటలకు పాత గంజ్‌లో పూర్తి జగన్నాథ్ మండప నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి అతిథులుగా సెక్రటరీ అపర్ణ, వ్యవసాయ కమిటీ గ్రేడ్ 2 సెక్రటరీ శ్రీధర్, మాజీ కార్పొరేటర్ కల్పనా మల్లేష్, రాజస్థాన్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ వివిధ జిల్లా ప్రముఖులు ఇస్కాన్ భక్త బృందం పాల్గొన్నారు. నిరంతర ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం జరుగుతాయన్నారు. జిల్లాలో ప్రజలు జగరబోయే ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని కృపకు పాత్రులు కాగలరని కోరారు

## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం,పటిక పట్టివేత..



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలో అబ్దుల్ రాఫె ఖాన్ అనే కిరాణా దుకాణం. నుండి టీజీ 18 టీ 0045 నెంబర్ గల ట్రాలీ ఆటో లో నల్ల బెల్లం,పటిక అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు నిర్మల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రంగస్వామి తెలిపారు.ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపిన ప్రకారం గురువారం ఖానాపూర్ పట్టణంకి చెందిన అబ్దుల్ అన్వార్ కరిపే రంజిత్ అనే వ్యక్తులు ట్రాలీ ఆటోలో 500 కిలోల నల్లబెల్లం 20 కిలోల పట్టిక అక్రమంగా సరఫరా చేస్తుండగా పట్టుకున్నామని, వారిద్దరినీ విచారించగ పట్టణంలోని రాఫెఖాన్ అనే కిరాణా వ్యాపారి నుండి నల్లబెల్లం,పట్టిక కొనుగోలు చేసి చుట్టుపక్కల గ్రామాలలోని నాటుసారా తయారీదారులకు అమ్ముతమని వాళ్ళు తెలిపారు అని అన్నారు. అబ్దుల్ అన్వార్, కరిపే రంజిత్,రాఫెఖాన్ లపై కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమంగా నాటుసారాయి తయారీకి ఉపయోగపడే ముడి సరుకు అయినటువంటి నల్ల బెల్లం అదే విధంగా పట్టిక ను ఎవరైనా అమ్మిన, రవాణా చేసిన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితులను పట్టుకున్న వారిలో నిర్మల్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అభిషేకర్, సిబ్బంది వెంకటేష్, హరీష్, ఇర్ఫాన్, సాయన్న రాజేందర్ పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు..

ప్రజాపక్షం/భీమ్‌గల్: ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండి లెక్కింపు కార్యక్రమం గురువారం సహాయక మిషనర్ విజయ రామారావ్, ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ హుండి ద్వారా ఆరు తలక్షల ఇరవై ఎనిమిదివేల రుపాయలు, అన్నదానం హుండి ద్వారా లక్షనలభై రెండు వేల రుపాయలు వచ్చినట్లు సహాయ కమిషనర్ తెలిపారు.

## ఈ విద్యా సంవత్సరం నుంచే నవోదయ తరగతులు ప్రారంభం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాలో రెండు జవహార్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల ఎంపీ అరవింద్ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులు ఆదేశించారు. దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత, తాత్కలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమీషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారని తెలిపారు. జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి జక్రాన్‌పల్లి మండలం కలిగోట్ గ్రామశివారులోని సర్వే నెం. 1063 లో తాత్కలిక వసతి కోసం నాగారం శివారు లోని ప్రభుత్వ డైట్ కళాశాల ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి వివాదాలు లేని కలిగోట్ శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాశ్వత తాత్కలిక భవనాల వరకు రోడ్డు, నీరు విద్యుత్, టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహార్ నవోదయ విద్యాలయ నిజాంసాగర్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కాగా నవోదయ విద్యాసంస్థ మంజూరు చేయటంతో పాటు ఈ సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవటంతో పాటు తాత్కలిక భవన మరమ్మతుల కోసం తన ఎంపి నిధుల ద్వారా రూ.20 లక్షలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజలు ఎంపీ అరవింద్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి...



ప్రజాపక్షం/నందిపేట్ : రైతులు ఖరీఫ్ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జ్యోత్స్న భవాని సూచించారు. చాలామంది రైతులు లైసెన్సు ఉన్న విత్తనాలను, వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొన్నవారు తప్పకుండా రసీదు తీసుకోవాలని, ఎలాంటి సమస్య వచ్చినా దుకాణం యజమానితో మాట్లాడవచ్చని ఆమె తెలిపారు. రైతులు మంచి దిగుబడి వచ్చే విత్తనాలు కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

ప్రజాపక్షం / నందిపేట్ : ఈ వానాకాలంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండలంలో వన మహోత్సవం నిర్వహించేందుకు అవసరమైన మొక్కలు నర్సరీల్లో పెంచింది. జూన్ మొదటి వారం నుంచి ఉపాధి కూలీలతో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించనుంది. నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో 1.92 లక్షల మొక్కలు నాటనున్నారు. ప్రతి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మూడు వేల మొక్కలు నాటాలని నిర్దేశించారు. త్వరలో ఉపాధి హామీ కూలీలతో గుంతలు తీయనున్నారు. ఈ మేరకు ఎంపిడివో, ఏపివో గ్రామకార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి శాఖ నర్సరీలో మునగ, వేప, దానిమ్మ, ఖర్జూరా, జామ, కానుగ, చింత, వంటి వెరైటీలు ఉన్నాయి. అవసరమైన వారికి ఇంటికి ఐదు మొక్కలు ఇవ్వనున్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రక్తదానం చేసిప్రాణదాతలు కండని విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం నగరంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోటగల్లీలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా విద్యాధికారి అశోక్ పాల్గొని మాట్లాడారు. రక్తదానం అన్ని దానాల కన్న గొప్పదని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీని అభినందిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, ఆంజనేయులు, రాజశేఖర్, రవీందర్, ధర్మేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐడిసియంయస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: ఉమ్మడి జిల్లాల ఐడీసీయంయస్ చైర్మన్ బాదావత్ తారాచంద్‌నాయక్ జన్మదినం సందర్భంగా నగరంలోని ఆయన నివాసంలో ఐడీసీయంయస్ బిజినెస్ మేనేజర్ కె.నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎబిఎం బొబ్బిలి చిన్నన్న, అకౌంటెంట్ జయ ప్రకాష్‌రావు, శైలేందర్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజుర లోని రైతు వేదికలో శాస్త్రవేత్తలతో సమావేశం..

ప్రజాపక్షం/లోకేశ్వరం: రైతులు శాస్త్రవేత్తల సలహాలు,పాటించాలని పంటలను మార్పిడి చేసుకోవాలని మార్పిడి చేసుకోవడం వల్ల దిగుమతులు వస్తాయని ముధోల్ ఏరువాక శాస్త్రవేత్తలు నరసయ్య కార్తీక్ తెలియజేశారు.అలాగే శాస్త్రవేత్తల సూచనల మేరకే ఎరువులు వాడాలని సాగునీటి వృధా చేయకుండా వాడాలని మరిన్ని సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏవో గిరి రాజ్,ఏఈఓ మౌనిక రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని సాగరం గ్రామంలో రూ.2 కోట్ల 29లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలో 33/11కేవీ సబ్‌స్టేషన్లు, డివిజనల్ ఆఫీస్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తిచేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా సబ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదని, రైతులకు, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్‌శాఖ ద్వారాలో ఓల్టేజ్ సమస్యలు ఉన్న చోట సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో 30లక్షలతో అంతర్గత సీసీ రోడ్లుమంజూరు చేస్తానన్నారు. గ్రామంలో 16 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే మూడేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీర్వాదాలు, ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, విద్యుత్ ఎస్ఈ, డీఈ, ఎంఆర్‌వో, ఎంపీడీవో, ఇతర విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నన్ను స్థాపించారు.. వదిలేశారు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని వెలిశాల (కిష్టయ్యపల్లి), నుండి రాఘవాపుర్ వయా పెద్దంపల్లి గ్రామలను కలుపుటకు రవాణా సౌకర్యాలను మెరుగుపరుచటానికి రోడ్డు సౌకర్యం నిమిత్తం నన్ను ఇక్కడ వేసి వదిలేశారు,అప్పటి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వేసిన శిలా ఫలకాన్ని నేను.అప్పుడు రోడ్డు కోసం 270 లక్షలతో శంఖుస్థాపన చేశారు. దాదాపు 5 సంవత్సరాల 6 నెలలు గడుస్తున్నా ఈ పనిలో పురోగతి లేదు.అప్పటి నుంచి ఇప్పటి వరకు వాన చినుకులు పడితే రోడ్డు మొత్తం బురదమయమే రోడ్డు వెంట వెళ్తే నరకయాతనే ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి వెంటనే వెలిశాల (కిష్టయ్యపల్లి), నుండి రాఘవాపూర్ వయా పెద్దంపల్లి రోడ్డును పూర్తి చేసి నన్ను చూసి నవ్వుతున్న వారికి తగినబుద్ధి చెప్పాలని కోరుకుంటున్నాను అని తనఆత్మకథతానేచెప్పుకుంటుందిఈశిలాఫలకం.

## కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్వాహకులు వెంటనే మిల్లులకు తరించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, ఖిలాషాపూర్ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం తేమశాతం, కొనుగోళ్ల వివరాలను గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లను సరైన విధంగా కప్పాలని, తేమశాతం రాగానే ధాన్యం కాంటా పూర్తిచేసి వెంటనే బస్తాలను లారీలలో రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలించడంలో నిర్వాహకులు ఎటువంటి నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అలాగే కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీచేసి, ఓపీఎంఎస్‌లో ఎప్పటికపుడు వివరాలను సక్రమంగా నమోదుచేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఆయ మాట్లాడారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో డీఎం సీఎస్ హాతీరాం, డీసీఎస్‌వో సరస్వతి, ఏసీఎస్‌వో ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, తహశిల్దార్ మహ్మద్ మోసిన్, ఐకేపీ

## ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం జిల్లాలోని పల్లెదవాఖానా డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలు పని చేస్తున్న ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా, సమయపాలన పాటించి, విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమయభావము పాటించని సిబ్బంది పైన సీసీఎల్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఇండికేటర్ ను అప్‌డేట్ చేయాలని, మాతా శిశు సంరక్షణలో వ్యాధి నిరోధక టీకాలను అందరికీ అందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, జిల్లాలోని అన్ని పల్లెదావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఎయిడ్స్ మేనేజర్ స్వప్న మాదిరి, డిఎండీవో కమలాకర్, హెచ్‌ఈఓ శ్రీనివాస్, సంపూర్ణ సంరక్షణ కేంద్ర సిబ్బంది , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/తొర్రూరు** : తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ భవన్ వద్ద టీపీటీఎఫ్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించి టీపీటీఎఫ్ పతాకాన్ని పి.వినోద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీటీఎఫ్ ఉద్యమాలకు తల్లి లాంటిదని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. ధనిక, పేద వర్గాలకు చెందిన పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధంగా కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ ప్రతినిధులు అన్నారు. కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, 2023 నుంచి రావాల్సిన పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఐదు డీఏలను మంజూరు చేయాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి కోసం ఖాళీలుగా ఉన్న ఎంఈఓ, జిల్లా ఉప విద్యాధికారి, జిల్లా విద్యాధికారి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తండ ప్రభాకర్, వీరన్న, సంపత్, బాలు, కృష్ణ, యాకన్న, శ్రీనివాస్, రమేశ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహశిల్దార్ రామారావు అన్నారు. గురువారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జూన్, జులై, ఆగష్టు నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని రేషన్‌కార్డు లబ్దిదారులకు జూన్ నెలలోనే అందిస్తుందని లబ్దిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ డీలర్లు అందరు ప్రజా పంపిణి దుకాణాల్లో అందుబాటులో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆర్ఐ ఆంధ్రయ్య, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తన ఛాంబర్‌లో పౌర సరఫరాలు, డిఎం, జిల్లాలోని అన్ని బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాలలో నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు రవాణాను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు దాన్యం దిగుమతి కొరకు హమాలీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అలాగే ధాన్యం స్వీకరించినట్లు మిల్లర్లు ఇవ్వాల్సిన అంగీకార పత్రాలను వెంటనే అందజేయాలని తెలిపారు. అధికారులు నిరంతరం మిల్లులు తనిఖీ చేస్తూ ధాన్యం మిల్లింగ్ ప్రక్రియలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారును ఆదేశించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి డిఆర్‌డిఒగా బాలకృష్ణ




**ప్రజాపక్షం/జయశంకర్ భూపా లపల్లి ప్రతినిధి :** సిద్దిపేట లో అదనపు డిఆర్డిఓగా పని చే స్తున్న బాలకృష్ణ భూపాలపల్లి నూ తన డిఆర్డిఓగా నియమితులయ్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జడ్పి డి ప్యూటీ సీఈఓగా బదిలీ అయ్యా రు. నూతన డిఆర్డిఓ గా నియమితులైన బాలకృష్ణ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందచేశారు.

## పార్టీ కోసం కష్టపడ్డవారికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టు ప్రభాకర్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యక్రమాలు చేసి పార్టీని ముందుకు నడిపిన నాయకులకే మండల అధ్యక్ష పదవి కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టు ప్రభాకర్ అన్నారు. గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మండల, గ్రామ శాఖ అధ్యక్ష పదవులు పార్టీ తరుపున ప్రజల్లో ఉండి పోరాటాలు చేసిన వారికి ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో జడ్‌పిటిసి, ఎంపిటిసిలుగా పోటీ చేసి ఓడిపోయిన పార్టీ ఉనికి కోసం కష్టపడ్డవారిని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిన ప్రకాష్ గతంలో మండల పార్టీ అధ్యక్షులుగా ప్రజలతో మమేకమై మంచి పేరు సాధించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున జడ్‌పిటిసి స్థానానికి పోటీ చేసి అప్పటి టిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఓడిపోయిన పార్టీని ముందుకు నడిపారని అన్నారు. యువత, యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మండల శాఖను మరింత బలోపేతం చేసేందుకు ప్రకాష్ మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ మండల, గ్రామశాఖ అధ్యక్ష పదవుల కోసం స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతలు కట్టబెట్టాలని విజ్ఞప్తిచేసారు.